COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 12.10.2018

**డిఎస్సీ, గ్రూప్స్, ఇతర నోటిఫికేషన్‌లు వెంటనే ఇవ్వాలి.**

రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో 2.12 లక్షల పోస్టులు ఖాళీగా ఉంటే వాటిని భర్తీ చేయడం లేదు. ప్రతి ఏడాది డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటిస్తూ వాయిదాలు వేస్తుంది. నాలుగేళ్లుగా డిఎస్సీ అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం పడిగాపులు పడుతూనే ఉన్నారు. పోస్టుల సంఖ్య 23 వేలు ఖాళీగా ఉండగా రోజుకో సంఖ్య ప్రకటించి చివరికి 6100 టీచర్ పోస్టులకు ఈ నెల 10న నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించింది. కానీ నోటిఫికేషన్ విడుదల చేయలేదు. ఇప్పటికే మూడుసార్లు వాయిదా వేసింది. ఈసారి కూడా నమ్మకం లేక నిరుద్యోగులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణి నిరుద్యోగులను నిరాశకు గురిచేసింది. ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూసిన నిరుద్యోగులు ఈ ఏడాది కూడా నోటిఫికేషన్ లేదన్న ఆందోళనతో విజయలక్ష్మి (కర్నూలు), శిరీష (విజయనగరం), సురేంద్ర (గుంటూరు) అనే ముగ్గురు నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ఈ ఆత్మహత్యలు జరిగాయి. కనుక వెంటనే ఖాళీల భర్తీకి నోటిఫికేషన్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. యువత మనోధైర్యం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడకుండా ఐకమత్యంగా పోరాడి డిఎస్సీని సాధించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి